



# జవాబు లేని ప్రశ్న

డి.కె.వి. బ్రహ్మం

పేదరికంలో మగ్గి, మగ్గి యిప్పటికి వొక స్థితికి వచ్చిన వ్యక్తి కిషన్ కుమార్. గుంటూరులో మెడికల్ షాపు పెట్టుకుని సుఖమైన జీవితం గడుపుతున్నాడు. అయినా వొకప్పటి బీదరికాన్ని మరువలేదు. ఆ భయమే, ఆ జ్ఞాపకాలే లేకుంటే బిజినెస్‌లో యింతటి జాగ్రత్త, శ్రద్ధ వుండేవి కావు. ఏ చెడ్డ అలవాటూ దగ్గరికి చేరలేదు. కస్టమర్లకు కావలసిన మందులు గుమాస్తాలు అడిగి బిల్లు వేస్తూంటే, తను డబ్బు తీసుకుంటున్నాడు. ఉదయం పదకొండు గంటల సమయం.

"పది రూపాయలుంది నాయనా! మిగతా ఐదు రూపాయలూ రెండు మూడు రోజుల్లో యిస్తాను. పిల్లవాడి జ్వరం ముమ్మరంగా వుంది. డాక్టరు మందులు త్వరగా తెమ్మంటున్నాడు" అంటున్నది ముసలావిడ ఎవరో?

"ఊఁ ఊఁ లేదు లేదు! పది రూపాయల కొచ్చే మందులు మాత్రం తీసుకెళ్ళు. అప్పు యిచ్చే పద్ధతి మా దగ్గర లేదు." గుమాస్తా పాండురంగం అన్నాడు.

"వుంటే ఎందుకిస్తాను నాయనా! పిల్లాడికి అపాయంగ వుంది. ఎక్కడా డబ్బులు వీలు పడలేదు. నీ కడుపు చల్లగా వుంటుంది. మందులిచ్చి పుణ్యం కట్టుకో!"

"వ్యాపారంలో పుణ్యాలూ, పాపాలూ ఏమిటి? అర్థం లేకుండా! మా ప్రాణం తియ్యకపోతే గవర్నమెంటు ఆస్పత్రికి పో కూడదూ!"

"అక్కడికే వెళ్ళాను నాయనా! డాక్టరెవరో మహానుభావుడు. ఇక్కడ సరి అయిన మందులు లేవు. కొన్ని మందుల రాసిస్తున్నాను, మందులు ఎట్లాగైనా తీసుకొని రమ్మన్నాడు. అక్కడికీ ఆ డాక్టరు ప్రేమతోనే చూస్తున్నాడు. నా దురదృష్టం, ఏమి చెయ్యను?"

కిషన్ కుమార్ ఇదంతా సంభాషణనూ మౌనంగా వింటున్నాడు.

"అవన్నీ మాకు తెలీదు. నీ ఇబ్బందులు నీవి, మా యిబ్బందులు మాకున్నాయి. వచ్చే మందులు తీసుకెళ్ళు. లేదా నీ పది రూపాయలు తీసుకెళ్ళు." పాండురంగం ఖచ్చితంగా చెప్పేసాడు.

"అన్ని మందుల షాపుల వాళ్ళనూ అడిగాను నాయనా! ఎవ్వరూ ఇవ్వలేదు. నీ కొడుకే అనుకొని యిచ్చి ఆ పిల్లాడి ప్రాణాన్ని కాపాడు. మీ అప్పు తప్పక తీరుస్తాను. ఐదు రూపాయలు ఎగవెయ్యగానే నేనేం మూట కట్టుకుంటాను" ఆవిడ మెల్లగా వాళ్ళ మనస్సును స్వాధీనం చేసుకునే మాటలు అంటున్నది.

ఆమె ముక్కూ ముఖం తెలియక, షావుకారుకు ఎలా చెప్పగలడు అప్పు యివ్వమని. మౌనం వుండిపోయాడు పాండురంగం.

ఆవిడ దీనపు చూపుల్ని తప్పించుకునేందుకు కిషన్ అంతకు ముందే పేపర్లో తల దూర్చేసాడు, ఆ సంభాషణేమీ ఎరగనట్లుగా. అయినా అతని మనసు ఇవ్వాలా వద్దా? అనే అనుమానంతో తర్కించుకుంటూనే వుంది. 'నీ కొడుకే అనుకొని యిచ్చి ఆ పిల్లాడి ప్రాణాన్ని కాపాడు' అన్న మాట అతని మస్తిష్కంలో గింగిర్లు తిరుగుతోంది. ప్రతి వ్యక్తికీ తన జీవితంలో ఎప్పుడో జరిగిన సంఘటనల అనుభవాలు గుర్తుకొచ్చి అతని నిర్ణయాలను వున్నపళంగా మార్చివేస్తుంటాయి. ఏ జన్మలో ఏమి అనుబంధం వుందో, ఆమె మందుల కోసం ప్రాధేయపడడం అతన్ని ఆలోచనలకు గురిచేసింది. ఫలితంగా చూసి చూసి లాభం లేదనుకొని మెట్లు దిగిపోతున్న ఆ ముసలామెను పిలిచి, మిగతా మందులు కూడా యివ్వమని పాండురంగాన్ని ఆదేశించాడు కిషన్.

"మీ మేలు ఈ జన్మలో మరచిపోలేను నాయనా!" మందులు తీసుకుంటూ అంది ఆవిడ, కిషన్ ముఖంలోకి చూస్తూ.

ఆమె ముఖంలో కన్పించిన కృతజ్ఞతను కొన్ని సంవత్సరాల క్రిందట తన తల్లి కళ్ళల్లో చూసాడు. ఆ తర్వాతెప్పుడూ అంత కృతజ్ఞత కలిగిన మనుష్యుల్ని చూడలేదు.

# "ధర్మపథం" విశ్వామిత్రుని బ్రహ్మర్షిత్వం

విశ్వామిత్రుడికీ, వశిష్ఠునికీ పరస్పర విరోధం ఉండేదన్నట్లు ప్రసిద్ధి. ఆ ద్వేషం విశ్వామిత్రుడి పట్టుదల వల్ల కలిగినదే. తన్ను అతడు ఎంత ద్వేషించినా వశిష్ఠుడు మాత్రం శాంతంగానే ఉండేవాడు. క్షత్రియుని పరాక్రమం కంటే తపోబలమే గొప్పదని ఒక సందర్భంలో గ్రహించి విశ్వామిత్రుడు, తాను వశిష్ఠునంతవాడు అగుటకు తీవ్రమైన తపస్సు చేశాడు. అతడు మహర్షి అయినట్లు దేవతలు ఒప్పుకున్నారు. ఆ మాట వశిష్ఠుడనాలన్నాడు విశ్వామిత్రుడు. రాజర్షి అయినట్లు వశిష్ఠుడన్నాడు. "బ్రహ్మర్షి" నైనట్లు చెప్పవలెనని విశ్వామిత్రుడు కోరగా "సరేలే! నా అంతవాడవే!" అని దేవతల ప్రార్థనపై వశిష్ఠుడూ ఒప్పుకోవలసి వచ్చింది.

ఇది అందరూ చెప్పుకునే గాథ!

ఈ విషయాన్ని గురించే మరొక గాథ ఉన్నది. అదే సముచితంగా కానవస్తుంది.

విశ్వామిత్రుడు, తాను బ్రహ్మర్షి కావాలనే సంకల్పంతో ఘోరమైన తపస్సు చేశాడు. దానివల్ల కలిగిన తాపానికి ముల్లోకాలూ నశించిపోయే ప్రమాదం కలిగింది. అప్పుడు దేవతలు అతన్ని తపోవిరమణకు ప్రార్థింపగ, "వశిష్ఠుడు తనతో సమానునిగా నన్ను అంగీకరిస్తే, తపస్సు మానెద" నని విశ్వామిత్రుడన్నాడు. దేవతల ప్రార్థనపై వశిష్ఠుడు వచ్చి "నా అంతవాడవే! ఓ రాజర్షీ! తపస్సు మాను" అని అన్నాడు. విశ్వామిత్రుడు తపస్సు చాలించాడు. కాని వశిష్ఠుడు తన్ను బ్రహ్మర్షి అని అనకుండా 'రాజర్షి' అని అన్నందుకు ఆ మునిపై తీవ్రమైన కోపం కలిగింది. వశిష్ఠుణ్ణి చంపాలనే పెద్ద సంకల్పం కలిగింది. ఆ విశ్వామిత్రుడు వాడియైన కత్తి పట్టుకుని వశిష్ఠుడున్న చోటికి పోయి, వెనుకనుంచి అతన్ని పొడిచి చంపాలని నిశ్చయించుకుని రహస్యంగా నుంచున్నాడు. అప్పుడు వశిష్ఠుడు శిష్యులకు ఏదో ఉపదేశం చేస్తున్నాడు. సందర్భాన్ని బట్టి విశ్వామిత్రుడి ప్రస్తావన వచ్చింది. "ఆ మహర్షి హృదయం పవిత్రమైనది. చల్లనిది. స్వచ్ఛమైనది" అని యింకా ఏమేమో చెప్పబోతున్నాడు.

విశ్వామిత్రుడు దానిని విని నిలువునా నీరయిపోయాడు. తన తప్పు తెలుసుకుని చేతనున్న కత్తిని దూరంగా పారవేసి, వశిష్ఠుని ముందుకు వచ్చి అతని కాళ్ళు పట్టుకుని, "మహాపరాధం! క్షమించాలి" అని అన్నాడు. వశిష్ఠుడు "ఓ బ్రహ్మర్షీ!" అని అతనిని లేవనెత్తి బ్రహ్మర్షులు కూర్చునే ఆసనంపై కూర్చుండబెట్టి గౌరవించాడు. "ఇదివరకు నీవు రాజర్షివేగాని, యిప్పుడు బ్రహ్మర్షి వయ్యావు" అని అభినందించాడు.

అహంకార మమకారాలు, రాగద్వేషాలు ఉన్నంత కాలం ఏ మహామునీ కూడా బ్రహ్మర్షి కాలేడనీ, రాగద్వేషాదులు విడిచి, బ్రహ్మతత్వాన్ని గ్రహించినప్పుడే ఆ యోగ్యత లభిస్తుందనీ, ఇంతకాలం తన్ను రాగద్వేషాలు విడవనందున తాను బ్రహ్మర్షి కాలేకపోయాననీ విశ్వామిత్రుడు గ్రహించాడు.

— బులుసు వేంకటరమణయ్య

---

# జవాబులేని ప్రశ్న

మందులు తీసుకొని ఆవిడ వెళ్ళాక పాండురంగం అన్నాడు —

"ఎక్కడ ఇస్తారబ్బా మళ్ళీ మన డబ్బు! కాళ్ళా వేళ్ళా పడి పని జరుపుకుంటారు. కానీ ఒక్కడన్నా యిచ్చినపాపాన పోయాడా పని జరిగాక? అందుకే ఆ ముసల్ది అన్నట్లు ఏ మందులషాపువాడూ మందులు యివ్వలేదేమో!"

"పోనీ ఏంచేస్తాం మరి! మాటలువింటే ముందు మనకొస్తాయి కళ్ళనీళ్ళు. ధర్మం యిచ్చామని అనుకుంటే సరి మళ్ళీ యివ్వక పోనా! రోజూ అందరికీ యిస్తామా యేం!" పాండురంగంతో యీ మాటనేసి కిషన్ కుమార్ లోపలికెళ్ళి కుర్చీలో కూర్చొని ఆలోచనలలోకి జారుకున్నాడు.

* * *

రెండూ, మూడూ కాదు. పదిరోజులు వెనక్కెళ్ళాయి. ఐదురూపాయలూ కన్పించవు. ఆ ముసల్ది కన్పించదు. కిషన్ ఎంత పనిలో వున్నా ఆ ముసల్దాన్ని ఈ పది రోజుల్లో తలచుకోని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. ఆ రోజు రెండు మూడు రోజుల్లో యిస్తానని చెప్పిన ఆ ముసల్ది ఇంతవరకూ ఎందుకు కన్పించదు? పాండురంగం అన్నట్లు ఈవిడకూడా చాలామందిలాగే యిక కన్పించదేమో! కాలం మంచిది కాదు, ఏంచేద్దాం? అయినా ఎక్కడో ఒక ఆశ! నిజానికి ఆ ఐదురూపాయలు తనకు యివ్వక పోయినా మునిగిపోయేదేమీ లేదు. కాకపోతే ఒక అనుభవం నేర్చుకుంటాడు. 'ఆమె కళ్ళల్లో యివ్వకముందు కన్పించిన బాధా, యిచ్చింతర్వాత మెరిసిన కృతజ్ఞతా కూడా ఐదురూపాయల వెనక అణగిపోయుంటాయా' అని అన్పిస్తున్నది అతనికి. ఎప్పటికో ఒకరోజు ఆవిడవొచ్చి తప్పకుండా ఆ డబ్బు యిస్తుందనే కిషన్‌కు నమ్మకం. మనుషులమీద నమ్మకం జాస్తి అతనికి!

"జాలి దలచి 'అయ్యోపాపం!' అని యిచ్చామంటే తలగొరుక్కోవడమే! పాడు లేబర్ మనుషులు. కళ్ళలో రక్తం కుక్కుని అడిగిందా ... ముండ ఆ దినం. మళ్ళా ఏమన్నా యివ్వాలనే ధ్యానం ఉందా?" ముసలావిడ కన్పించనందుకు కిషన్‌తో పాండురంగం అన్నాడు.

"పాపం పెరిగిపోతోంది పోయ్యేదానికి! ధర్మానికి కాలం కాదు" రోడ్డులోకి చూస్తూ అనేసి ఆలోచనలోకి జారుకున్నాడు, రాత్రి ఎనిమిది గంటల వేళ కిషన్.

* * *

నిజానికి ఆ రోజు అప్పు యివ్వమని చెప్పి వుండేవాడు కాదు, ఆ సమయానికి తన చిన్ననాటి సంఘటన గుర్తుకు రాకుంటే. తన జీవితానికి మరపురాని సంఘటనగా మిగిలిపోయింది అదే! ఆ సంఘటన తనకెప్పుడు గుర్తుకు వచ్చినా ఒక విధమైన సంతోషం. ఆ తర్వాత బాధా, ఒకప్పటి తన బీదరికపు స్థితి, ప్రేమా గుర్తుకు వచ్చి తన మనసు ఒకలా అవుతుంది. తల్లి ప్రేమను ఈ ప్రపంచంలో జీవరాశి ఆరంభమైనప్పటి నుంచీ

కొన్ని కోట్ల మంది చదివినామంటారు. కానీ తనలా తల్లి ప్రేమను అనుభవించిన వాడూ, ఆ జ్ఞాపకాలనూ, తల్లినీ గుర్తు పెట్టుకున్నటువంటి వాడు, ఇంతవరకూ లేడనే తన నమ్మకం! ఈ రోజు ఆ తల్లి తన ఎదురుగా లేకున్నా ఒకప్పటి తన బాల్య జీవితపు గొప్ప ప్రేమ దినాలూ, తల్లిని తలచుకొని గర్వించని రోజు లేదు 'అమ్మ' అనే పదం ఎక్కడ ఎప్పుడు విన్నా తన వొళ్ళు పులకరిస్తుంది

తను పగలేమీ చేసినా రాత్రి అమ్మకు చెప్పాల్సిందే! శ్రద్ధగా వినకపోతే అమ్మమీద కోపం నటిస్తాడు. అమ్మమీద కాలేసి పడుకుంటేనే, అమ్మ తన వీపుమీద చెయ్యి వేసి కాకమ్మ కబురు చెప్తుంటేనే ఈ లోకంలో తనకు నిర్భయం, కమ్మటి నిద్ర! ఎంత చక్కటి మధురమైన రోజులవి. ఈ జన్మకిక రావుకదా?

ఆరేళ్ళ వయసు తనకప్పుడు. అమ్మ తల దువ్వేనాక అద్దం ముందు నిలబడి తన బొమ్మ చూసుకుంటే తన బొమ్మే తనకే ముద్దొచ్చేది. బంతిలా, గుండ్రంగా, జీవకళ వుట్టిపడుతూంటే ఎంత ముద్దుగా వుండే వాడినో! స్కూలు కెళ్ళగానే తను ముద్దొస్తేనే రూములోనికి రానిచ్చేది శాంత టీచరు. పాఠం చెప్తూంటే తనకొక్కడికే చెప్తున్నట్లు తన కళ్ళల్లోకి చూస్తూ శ్రద్ధగా చెప్పేది. తనకు చచ్చేంత సిగ్గు. వొదిగొదిగి కూర్చున్నా తనలోకే చూస్తుంటుంది. శ్రద్ధగానే వినేవాడు పాఠం. వొక

# జవాబులేని ప్రశ్న

టునుంచి మూడుకు ప్రమోషన్, తను 'యింటెలిజెంట్' కాబట్టి!

మిగతా పిల్లలు వొకళ్ళొకళ్ళు గుద్దుకుంటున్నా తను అటు చూడడానికి భయం! టీచరు తనలోకే చూస్తూంటుంది. తను చూపు త్రిప్పితే టీచరూ అటు చూపు త్రిప్పుతుంది, ఏమి చూస్తున్నావన్నట్లు అని? వాళ్ళు గుద్దుకున్నది చాలక టీచరు గుద్దులు పడేవి జతగా!

ఒకరోజు మధ్యాహ్నంవేళ టీచరు క్లాసు రూంలో పాఠం చెబుతోంది. మాటలు తనకు తికమకగా వినిపిస్తున్నాయి. అర్థం కావటం లేదు. మండిపోతోంది జ్వరం తలనొప్పితో! కళ్ళు మూతలు పడుతుంటే ఎంత తమాయించుకున్నా లాభంలేక పోయింది. తూలి ఎప్పుడు పడ్డాడో క్రింద. దిక్కుతోచలేదు టీచరు కుదిపి లేపుతూంటే!

"ఏందుకు నాన్నా అట్లావున్నావు?" తన ముఖాన్ని రెండు చేతుల్లోకి దగ్గరగా తీసుకుని అడుగుతోంది.

జవాబు చెప్పడానికి తనకు తెలీలేదు. వెర్రిగా టీచర్ కళ్ళల్లోకి చూస్తున్నాడు తను.

"అరె! వొళ్ళు మండిపోతోందే!" అంది నుదుటి మీద చెయ్యేసి. ఆ మాటే తనకు జ్ఞాపకం! కొట్టంలో 'ఆయా' తన ముఖంలోకి చూస్తోంది మెలకువ వచ్చి చూస్తే!

"పడుకోమ్మా! అమ్మ వస్తుందిలే. ఎవరితోనైనా చెప్పి పంపిస్తాను నేను దగ్గరికి, యింటికి రమ్మనమని" అని చెప్పి తడికె తలుపు ఓరగించి పోయింది.

ఆయా వెళ్లిపోయాక తను ఆ కొట్టంలో పడిన బాధను అర్థం చేసుకునే శక్తి రాళ్ళకు వుంటే, కరిగిపోయ్యేవి చూడలేక. ఎలా వర్ణించగలడు తను? మొత్తం ఈ ప్రపంచంలో విషాద కవులందరూ ఏకమైనా తన బాధను వున్నదున్నట్లు వర్ణించగలరా? అసాధ్యం!

అండర్‌గ్రౌండ్‌లో అటంబాంబు ప్రేలితే ఎట్లా వుంటుందో అట్లా ప్రేలిపోతోంది తలనొప్పి. వుడికిపోతోంది జ్వరంతో వొళ్ళు. ప్రపంచంలో కోట్ల మంది మనుషులు వున్నారంటారు. అయినా వొక్కడూ ఆ సమయానికి ఓదార్చేవాడు లేడు.

"దేవుడా! నా జ్వరం తగ్గించు స్వామీ!" అని ప్రార్థించడానికి, భయం పోగొట్టుకోడానికి ఆ చిన్నారికి తెలీదు. అడుక్కుంటాడో లేదో, దేవుడున్నాడో లేదో తరువాతి సంగతి. 'అమ్మ రాదే త్వరగ!' అనుకుంటూ అట్లా జ్వరంలో ఎంతసేపుండి నిద్రపోయినాడో!

అతడికి, తలుపు తీసుకుని అమ్మ కొట్టంలో అడుగు పెడుతూంటే మెలకువ వచ్చి లేసాడు. ఎంతగా అమ్మనే తలుచుకుంటూ వుండకపోతే, ఆ సమయంలోకూడా అమ్మ అడుగు పెట్టగానే తనకు మెలకువ వస్తుంది? యుగాలకు ముందే అమ్మ మనసూ, తన మనసూ ఒక్కటయ్యాయి. భుజంమీద పడుకో బెట్టుకుని డాక్టరు దగ్గరికి పోతూ దార్లో అంది అమ్మ —

"నాన్న ఎక్కడ దాగి పడున్నాడో" అని. తననుంచి మౌనమే జవాబు.

డాక్టరు అడిగినంత డబ్బు అమ్మదగ్గర లేదు. డబ్బుకు తగినన్ని మాత్రలు ఇచ్చాడు ఆ పల్లెలో డాక్టరు. రాత్రి ఎట్లా నిద్ర పోయాడో తనకు తెలీదు. ప్రొద్దున్నే మళ్ళీ అదే జ్వరం!

"వూళ్లో ఎక్కడా డబ్బు పుట్టలేదే! పాపిష్టిదాన్ని, ఏమి చేస్తే తగ్గుతుందీ ఖర్మం పట్టిన జ్వరం" తనలో తనే అనుకుంటున్నట్లు పైకి అంటున్నది అమ్మ. మోకాళ్లమీద తల వొంచుకొని కళ్ళను నీళ్ళు కుక్కి!



హస్తప్రయోగము - నపుంసకత్వము

# సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రదించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS/P/84

సినిమా తారలు

పేరుపొందిన సినీతారలు శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రద లపోటోలసెట్టు కావాలంటే రూ. 5లు. కేవలం ఒక్కొక్కటి కావాలంటే రూపాయిన్నర. పాత కొత్త సినీతారల, దర్శకుల రచయితల, నిర్మాతల సెన్సేషనల్ పోటోలు, పోస్ట్ కార్డు సైజులో [illegible] కింది అడ్రసుకు మనిఆర్డరు చేయండి.

వై. కె. మూర్తి,
దాసరి వారి వీధి విజయవాడ-2.

Suvarna

విదాక్టర్ సమరం అమూల్యరచనలు
సెక్స్ విజ్ఞానం లేక జీవితాలను దుఃఖభాజనం చేసుకుంటున్న స్త్రీ పురుషులకు అభయహస్తం!

A సెక్స్-సైన్స్ ఐదు భాగములు
ఒక్కొక్కటి ........ రూ. 7-50

మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లను పారద్రోలే విజ్ఞాన జ్యోతి

U సైన్స్-సెన్స్ ..... రూ. 15.00

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభించును. అడ్వాన్స్ పంపినవారికి V.P. లో పంపబడును.

నవభారత్ బుక్‌హౌస్ విజయవాడ-2

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ____________
విలాసము: ____________
____________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్

# జవాబులేని ప్రశ్న

రాత్రి తినడానికి అన్నంలేదు అమ్మకు! అప్పుడప్పుడూ తన కుటుంబానికి వస్తూ౦ది మామూలే! ఆ పల్లెలో ఒకరోజు పనుంటే రెండ్రోజులు పని వుండదు.

తన చిన్ని మనసు కూడా బాధ పడుతోంది ఈ కష్టాలకు! ఏ శక్తి పలికిందో, ఏ ప్రేమ బంధంలో ఆ [illegible] టీచరు వచ్చింది యింటికి. అమ్మ గొప్ప [illegible] బ్యాగులోంచి డబ్బులు తీసిచ్చింది అమ్మకు. మందులిప్పించమని [illegible] చేసుకుని, అప్పుడు అమ్మ కళ్ళల్లో కనిపించిన ఆ వెలుగూ, కృతజ్ఞతా భావం, మళ్ళీ యింత వరకూ ఎవరి కళ్ళల్లోనూ చూడ్లేదు, ఈ మధ్య ఆ ముసల్దానిలో తప్ప!

ఆ బీదటికపు స్థితిలో తన టీచరే ఆదుకోకుంటే పరిస్థితి విషమించి తను చని పోయి వుంటే చేసేదేముంది? ఎంతకుంది చనిపోనడం లేదు అట్లా?

"ఏమిటి సార్! బాధపడుతున్నారు. కళ్ళల్లో నీళ్ళెందుకు" పాండురంగం అడుగుతుంటే, ఆలోచనల నుంచి తేరుకుని కళ్ళు తుడుచుకున్నాడు మౌనంగా?

మరో నాలుగైదు రోజులు గడిచి పోయాయి. రోజుకు ఒక్కసారైనా ఆ ముసల విగ్రహం తలచుకుంటూనే వుండేవాడు కిషన్ కుమార్! రాత్రి తొమ్మిది గంటల సమయం! షాపు కట్టేద్దామా అనుకుంటూ౦టే, [illegible] రోడ్డుకెదురుగా దూరంనుంచి తను షాపువైపే వస్తూ కన్పించింది. ఆవిడను చూడగానే కిషన్‌కు చెప్పరాని సంతోషం! తన ఊహ తప్పు కాలేదు. ఎప్పటికైనా ఏ రోజు తప్పకుండా వస్తుం దనే ఏ డబ్బు౦చి తన నమ్మకం! పాండు రంగం కూడా ఆవిడను గమనించాడు. పోయి తలచుకొని ఆశ్చర్యంగా చూస్తున్నాడు. రాగానే బొడ్లో దోపుకున్న డబ్బు తీసిచ్చింది ఆమె!

"వస్తావో, రావో అనుకున్నాను. [illegible] గుర్తుపెట్టుకుని వచ్చావ్!" పాండురంగం అన్నాడు డ్రాయర్‌లో డబ్బు వేస్తూ.

కిషన్ నవ్వుకున్నాడు. ఆవిడా నవ్వింది.

"ఎంత మాట నాయనా! చెప్పానుకదా ఆ రోజే! పది రూపాయలు ఎగవేస్తే నేను మూటకట్టుకుని పోయే దేమిటని? [illegible]

# ప్రశ్నావళి!

పి.రామలక్ష్మి

**కె. జి. హెచ్. రెడ్డి. – కర్నూలు**

ఎక్కువమంది డాక్టర్లు పేషంట్లని కసురుతూ ట్రీట్‌మెంట్ చేస్తారెందుకు?

కొందరు పేషంట్లు రోగం వచ్చినప్పుడె బంగాళాదుంప వేపుడు తినవచ్చా? బచ్చలి కూర పులుసు తినవచ్చా అంటూ ప్రాణాలు తీస్తారు కనుక!

అబద్ధం కథ అయితే నిజం ఏమవుతుంది?

వాస్తవం కావాలి— అదే జీవితం కావాలి.

జర్నలిస్టుల ఎదుట రాజకీయవేత్తలు మనసు విప్పి మాట్లాడరట.

ఏమి రాస్తారో అని భయం. కాని జర్నలిస్టులు గాసిప్ మాంగర్స్ కాదు. వార్త ఉంటేనే రాస్తారు.

ఎన్నికలలో పనికిరానిది ఏది?

నిజం!

**కె. ఎల్. ఆర్. జి. – బళ్లారి**

ఆడపిల్లలకు తండ్రిపై ఎక్కువ ప్రేమ ఉంటుంది. ఎందుకు?

తండ్రి ముద్దు చేస్తాడు. తల్లి ఆంక్షలు పెడుతుంది. అందుకే తల్లి రాక్షసిలాగా, తండ్రి దేవుడిలాగా అనిపిస్తారు పిల్లలకి.

**వి. ఎస్. ఎన్. – విశాఖపట్నం**

ఆడపిల్ల పుట్టిందా? ఆడవాళ్లపై మీ అభిప్రాయం? మా అబ్బాయికి కాస్త కట్నం చాలనే అమ్మలపై వరకట్న నిర్మూలన ఎంతవరకు జరుగగలదు?

ఆడపిల్లని నవమాసాలు మోసిన ఆమె ఒక భారం అన్న సంగతి గ్రహించే తల్లులలా అనుకుంటారేగాని నిజంగా భారం అనికానే కాదు. నిజానికి తల్లిదండ్రులపై ఆడపిల్లకుండే అభిమానం ఆప్యాయత అబ్బాయిలకి ఉండనే ఉండదు. ఇక కాస్తంత కట్నాల కోర్కె— తల్లుల మీద నెట్టడం— తాము తప్పించుకోడానికే— అమ్మ ఒప్పుకోదు ఏంచేద్దాం అన్న వంకే కాని నిజం కాదు. అన్నిటా తమ పంతాలు నెగ్గించుకొనేవాళ్లు— ఈ ఒక్క విషయంలో తల్లి కొంగు చాటున దాక్కోవడం ఎందుకో?

**కబీరు – తిరుపతి**

పెళ్లయ్యాక, అత్తవారింటికి భర్త వెంట భార్య పోకుండా, భర్తనే తల్లిగారింటికి పిలుచుకుపోయే స్థితికి ఆడవాళ్లు రాగలరా?

ఆడదానికిష్టం లేకపోయినా — జీవితం సుఖంగా బాధ్యతలు లేకుండా సాగిపోతుందంటే — మగవాడె— అందుకు సిద్ధం అవుతాడేమో ఎవరైనా చూడొచ్చారు?!

**వి. ఎన్. – బృందావన్ (యు. పి)**

కట్న పిశాచం రెండు చేతులతో మధ్యతరగతి కుటుంబాలను కబళిస్తున్న ఈ కాలంలో భార్యాభర్తలు ఒప్పుకున్న పక్షంలో ప్రభుత్వం బైగమీ చట్టాన్ని ఎమెండు చేయవచ్చును కదా? అవ్ కోర్సు కట్నం తీసుకోకుండా!

ఏమి ఔదార్యం మహాశయా ఆడదాని కష్టాలమీద! బైగమీ చట్టం ఉండగానే రెండేసి సంసారాలు బాహాటంగా చక్కపెడుతున్నారే— అదిసవరిస్తే— రెండు చేతులా కట్నం గుంజి, సంపాదించే ఇద్దరు పెళ్లాలని కట్టుకట్టుకుని — హాయిగా కాలం— క్లబ్బుల్లోనో, బార్‌ల్లోనో గడపవచ్చుననా? చూడండి, మహార్యులకి భయం లేనట్టు సంస్కారం లేనివాళ్లని చట్టం ఏం చెయ్యలేదు. అయినా ఆడదానికి పెళ్లి మినహా ఇంకో దారి లేదా? సంపాదింపక ఆడది—సంపాదించే మగవాడికేం తీసిపోయిందో నా కర్థం కాదు. ప్రకృతిరీత్యా ఆడది మగవాడికంటే గొప్పది. వృత్తి రీత్యా అతనికి సమ ఉజ్జీ.

**యు. యు. యు. – ఎమ్మిగనూరు**

అజ్ఞానానికి తోబుట్టువు స్వోత్కర్ష అంటే?

ఏముంది! గొప్పగా ములగ చెట్టెక్కేసి కింద పడ్డం! ఎవరేనా ఎక్కిస్తే ఎక్కడం తెలివి తక్కువ. తానే ఎక్కడం అజ్ఞానం!

**ఆర్. బి. ఎస్. – గుడివాడ**

మీరు రేపూర్లో ఉంటారు? అనుమానంవచ్చింది.

1944 నుంచీ మద్రాసులోనే మకాం!

---

భరోసా లేకుండా జాలి తలచి యిచ్చిన మీమ్మల్నే మరచిపోతే అంతకన్నా పాపం ఇంకొకటుంటుందా? మీలాంటి ధర్మప్రభువులు అక్కడక్కడా వుండబట్టే ఈ ప్రపంచం ఇప్పటికీ వుంది.'' బదులుగా ఆ అవ్వ అంది. కిషన్ మౌనంగా విన్నాడు.

ఖచ్చితంగా ఇటువంటి మాటలే తన ఆరోగ్యం బాగయ్యాక అమ్మ టీచర్‌తో చెప్పి, డబ్బులు తిరిగిచ్చి తన కృతజ్ఞతను వెల్లడించుకుంది.

''పిల్లాడికి వొళ్లు బాగుందా అవ్వా? పిలుచుకొని రాకూడదూ మరి!'' కిషన్ అన్నాడు.

పాండురంగం మీది చూపు కిషన్ మీదికి త్రిప్పింది మెల్లగా అవ్వ!

ఆషాపులో కొన్ని క్షణాలు మౌనం తాండవించింది. తిరువ అవిడ కళ్లల్లో నీళ్లు తిరిగాయి. 'ఇదేదో చెడు వార్తలా వుందే!' అనుకున్నాడు కిషన్.

''ఏ జన్మలో ఏ పాపం చేసానోనాయనా పాపిష్టి దాన్ని, నన్ను తీసుకొనిపోక మిగిలిన ఆ వొకే వొక్క మనుమన్నీ తీసుకుపోయాడు ఆ రాతి గుండె దేవుడు, ఈ జీవచ్ఛవాన్ని మిగిల్చి! బాధతో పగలనన్నా పగలలేదు నా గుండె...'' ఇంకా ఏమిటో చెప్పబోతున్నది. కిషన్ మనసును ఈ వార్త చావుదెబ్బ తీసింది. ఆవిడ మాటల కడ్డంవస్తూ—

''మందులు వాడలేదా?'' కళ్లల్లో నీళ్లు తిరుగుతూంటే తమాయించుకుంటూ అడిగాడు.

''రెండ్రోజులు వాడినా పాడు జ్వరం తగ్గలేదు. డాక్టరు 'అత్యవసరం' అని మళ్లీ మందులు రాసిచ్చాడు. ఎవరిస్తారు మళ్లీ నాకు అప్పు అంత ఖరీదువి. నా అశక్తతకూ, దురదృష్టానికీ నాలో నేను కుమిలిపోతూ ఆ మంచం దగ్గరే మూడు రోజులు కాచుకుని పడివున్నాను. ఆ ఉదయం మంచంలో వూపిరి ఆగిపోయింది...'' మాట రాక భోరుమని ఏడుస్తూ, నోటో గుడ్డ కుక్కుకుని కనుచూపు మరుగైపోయింది.

''తాము చేసిన సహాయం ఫలితమివ్వక పోయినా, తనకు కష్టాలెన్నివున్నా తిరిగి ఆ డబ్బును యిచ్చిన'' ఆమె నిజాయితీని మెచ్చుకోకుండా వుండలేకపోయారు కిషన్, పాండురంగంలు.

ఆరోజు తాము మాట్లాడిన మాటలకూ, నిర్లక్ష్యానికీ ఆవిడకు క్షమాపణ చెప్పుకోవాలనుకున్నారు యిద్దరూ.

''ఎవరిస్తారు మళ్లీ నాకు అప్పు?'' అన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది. ఎందరో అనాథలు అటువంటి వాళ్లు! ఆ ప్రశ్నకు తన దగ్గర జవాబులేదు.

ఆవిడ మళ్లీ కన్పిస్తుందని కిషన్ నమ్ముతూనే వున్నాడు కొన్నినెలలకు కూడా! ఆ రోజు రాత్రి ఊరికి దూరంగా బావిలో ఆ వూపిరి ఆగిపోయిందనీ, ఆవిడిక కన్పించదనీ ఆ 'బ్రహ్మ'కు తెలుసు కానీ వాళ్ళకేం తెలుసు పాపం!